

# రాగ జలధి

## శివల జగన్నాథరావు

దాబాపిట్టగోడదగ్గిర నిలబడి, కింద వీధిలోకి చూస్తోంది సుమలత. చాలా సేపయింది పక్కింటిముందు ఖాళీ రిక్షా ఆగివుంది వాళ్ళ పెద్దబ్బాయి వెళ్ళి రిక్షాని పిలుచుకువచ్చేడు.

తనకి ఎందుకింత కుతూహలం వాళ్ళంటే? ఈ యింట్లో తాము దిగినప్పట్నుంచీ ఈ రెండేళ్ళుగా వాళ్ళ ప్రతీ మాటా ప్రతీ చర్యా తెలుసుకోవాలన్న యాంగ్జయిటీ ఎందుకు తనకి? అక్యూరియాసిటీ అంతా వాళ్ళమీదా? స్వరూప్‌మీదా? పెదిమని పంటితో నొక్కి సిగ్గుపడింది

వాళ్ళ మాటలు విని. గబగబా తమ డాబామీదికి వచ్చింది. చాలా పెద్ద గొంతులు వాళ్ళవి

"వాణ్ణి డాక్టరు దగ్గిరకి తీసుకువెళ్ళరా. మధూ! పొద్దున్నించీ మూలుగుతున్నాడు" అంది ఆవిడ

"అలాగే.... రిక్షా తీసుకువస్తాను రేయ్! స్వరూప్, బట్టలు తొడుక్కోరా" అని చెప్పి. వెళ్ళి మధు రిక్షాని తీసుకువచ్చేడు


'ఏమైంది అతనికి? జ్వరమా!' అనుకుంది తను. ఎందుకు బాగోలేదు వంట్లో? మళ్ళా ఏదయినా షాక్ తగిలిందా' ఆలోచించింది. కలవరపడింది. ఏ షాక్ తగిలింది? ఎవర్నించి?

తననించి కాముగిదా? తననించా? ఆశ్చర్య పోయింది 'తనేం చేసింది అతనికి?'

తల గోక్కుంటూ వీధిలోకి చూస్తోంది సుమలత

అతను తెమలడానికి చాలా సేపు పట్టినట్టు వుంది. ఇప్పుడే కాదు అతను ఏ కార్యక్రమం చేసినా చాలా తాపీగా, మందంగా చేస్తాడు అందుకే వాళ్ళింట్లో అతన్ని హాస్యంగా 'లేటు మనిషి' అంటూ వుంటారు వాళ్ళమ్మగారు మాత్రం ఆ మాటని వప్పుకోరు 'వాడు అసలే నీర్సం మనిషి కదర్రా! మీలాగా త్వరగా ఎలా తెముల్తాడు?' అంటుంది.

సుమలత జుత్తుని అల్లరి గాలివచ్చి చెరిపేసింది. అక్కడితో వూరుకోబుద్ధి కాలేదేమో పమిట చెంగుని లాగి పారేస్తోంటే. "ఛీ·



పాడుగాలి" అని మూతి ముడుచుకుని గాలిమీద విసుక్కుంది సుమలత 'ఇంకా ఎంత సేపు బాబూ, ఈ నిలువుకాళ్ళపూ ఈ మహానుభావుడికోసం?' అనుకుంది కోపంగా.

"రిక్షా జాగర్తగా ఎక్కించరా"

ఉలిక్కి పడి చూసిందటు మధు తమ్ముడి చెయ్యి పట్టుకుని నడిపించుకు వస్తున్నాడు ఇంట్లోంచి.

సుమలత కళ్ళు అతని ఆకారంతో కలిసి, తామూ కదులుతున్నాయి తాపీగా. సర్వేంద్రియాలూ అతనితోనే సంచలిస్తున్నాయి ఊపిరి బిగపట్టి చూస్తోంది పిట్టగోడకు ఆన్చివున్న గుండె చప్పుడు స్పష్టంగా వినిపిస్తోంది

రిక్షాలో కూచుని అతను ఒకసారి తలెత్తి చూసేడు. ఆశ్చర్యంగా ముఖం పెట్టి తల దించుకున్నాడు. రిక్షా సాగిపోయింది.

సుమలత రిక్షాని ఆ వీధి చివరివరకు కళ్ళనించి అది విడివడేవరకు చూసి, నిట్టూర్చి అడుగులు కదిపింది.

తననేనా అతను చూసింది? అవును! తననే! ఆశ్చర్యంగా చూస్తాడెందుకు? తనేంకొత్తా? ఎప్పుడూ అదే చూపు ఎవరో, ముక్కూ మొహం తెలియనివాళ్ళని చూసినట్టు. ఒళ్ళు మండిపోతుంది తనకి అంత గర్వం వుండకూడదు. ఎంత రచయిత అయినా

"లతా లతా"

"ఓయ్! వస్తున్నానే"

గబగబా మెట్లు ఒగేసింది సుమలత, లేడిపిల్లలా చెంగుచెంగుమని. తల్లి 'పరీక్షలు వస్తున్నాయి చదువుకో'మంటూ కేకలేసింది విసుగ్గా పుస్తకం ఒకటేదో తీస్కుని. తన గదిలో. మంచంమీదికి చేరింది మంచం పక్కనవున్న కిటికీ తలుపులు తెరిస్తే, పక్క వాళ్ళ మాటలు లౌడ్‌స్పీకర్లోలగా వినిపిస్తాయి అందుకే చలికాలం అయినా ఆ కిటికీ తలుపులు తెరిచే వుంచుతుంది తను

తనకి ఎందుకింత కుతూహలం వాళ్ళంటే, ఈ యింట్లో తాము దిగినప్పట్నించీ ఈ రెండేళ్ళుగా వాళ్ళ ప్రతీ మాటా ప్రతీ చర్యా తెలుసుకోవాలన్న యాంగ్జయిటీ ఎందుకు తనకి? ఆ క్యూరియాసిటీ అంతా వాళ్ళమీదా? స్వరూప్‌మీదా? పెదిమని పంటితో నొక్కి సిగ్గుపడింది.

స్వరూప్ గురించేనా? అతనేం చేస్తే ఏం తనకి? అతనికి ఏమయితే ఏం. అదేమో! ఈ పాడు మనసు తిన్నగా వుండదు అసలు అతన్ని చూసినప్పుడే ఏదో ఆశ్చర్యం మరేదో విభ్రాంతి! ఈ యింట్లో దిగిన సాయంత్రం వాళ్ళ వీధిగేటు దగ్గర నించున్న అతన్ని చూసి "ఎవరే అతను? వాళ్ళబ్బాయా?" అడిగింది, మరో పోర్షన్‌లో వున్న అమ్మాయిని ఆ అమ్మాయి ప్రియదర్శినీవాళ్ళు అంతకు ముందు ఏడాదినించీ, ఆ యింట్లో ఒక పోర్షన్‌లో వుంటున్నారు. ప్రియదర్శినీ కాలేజిలో, తన క్లాస్‌మేటే! దాని సాయం వల్లే తామీ యింట్లోదిగేరు!

"అవునే! అతను కథల్రాస్తాడు తెల్సా?" అంది ప్రియదర్శిని వెంటనే.

"అట్లానా! పేరు?"

"స్వరూప్...."

"ఓ! స్వరూప్!! అవును! నేను చాలా కథలు చదివేనతనివి! ప్రేమకథలు చాలా బాగా రాస్తాడు. కదూ?"

ప్రియదర్శిని తెల్లమొహం వేసుక చూసింది. దాని మొహం! దానికసలు సాహిత్యం అంటే ఏమిటో తెలియదు! ఆ సంగతి తనకి తెలియదా? అదతని పేరు చెబితే, ఆ హడావుడిలో గబగబా అలా అందిదానితో!

"సారీవే. లతా! నాకు కథల గురించీ యింట్రెస్టులేవని నీకు తెల్సుకదే! ఏదో అతని పేరయితే చెప్పేసుగానీ...." అంటుంటే

"ఫర్వాలా!" అంది.

"ఏమిటతను అట్లా నీరసంగా కని పిస్తున్నాడు?"

"జబ్బు మనిషని విన్నాను ..."

"అరే!" ఆశ్చర్యంతో పరీక్షగా చూసిం దతన్ని

సన్నగా. అనాకంగ వున్నాడు పాంటూ షర్టులో కాళ్ళూ. చేతులు. వాళ్ళా అస్థిమితంగా చలిస్తున్నాయి. వీధివ్వారం పట్టుకొని వీధి లోకి చూస్తున్నాడు లోతుకుపోయి వున్నాయి కళ్ళు

"ఏం జబ్బుటా?" ఆత్రంగా అడిగింది

"ఏదో.... ఇం..గ్నల్...."

ప్రియదర్శిని అలా అంది. అంటనట్టూ మాట్లాడటం తనకేనచ్చలేదు. దానితత్వం తనకి తెల్సు దానికి సంబంధంలేని ఏ విషయం లోనూ దూరదు కల్పించుకోదు! ఆ సంగతి తెల్సీ. కూడా దానిమీద తనకిప్పుడెందుకు కోపం వస్తోంది? ఆ స్వరూప్‌గారికి ఏ జబ్బయితే తనకెందుకు?....

"ఒసే! ఒక్కసారి నేనతన్తో మాట్లాడాలే! తీసుకువెళ్ళవూ?" అంది స్నేహితురాలిని ప్రాధేయపూర్వకంగా

"అతన్తోనా? నేను అనుకున్నానులే! అతను కథల్రాసేవాడని నీకు తెలితే. నువ్వింక ఎన్నగా వుండవని! మరి నువ్వు కథలంటే పడిఛస్తావుకదా?"

ఆ మర్నాడే వెళ్ళేరు స్వరూప్‌కి ఒక చిన్న గది వుంది ఆ యింట్లో అదతని ప్రయివేటు రూం ఎవరు అతన్ని కలుసుకుందికి వచ్చినా. ఆ గదిలో మాటాడుకోవచ్చును

ఇద్దరు ఆడపిల్లలువెళితే. ఆ యింట్లో వాళ్ళంతా మొదట ఆశ్చర్యపోతూచూసేరు తర్వాత మామూలుగా స్వరూప్ గది చూపించేరు తనదేం పట్టించుకోలేదు స్వరూప్‌ని కల్సుకున్నందుకు పాఠకురాలిగా తన ఆనందాన్ని వ్యక్తంచేసింది అతని రచనలు తనకి ఎందుకు నచ్చేయో చెప్పింది. పొగిడింది

"మీకు అవి నచ్చడంలో ఆశ్చర్యంలేదు" అన్నాడు స్వరూప్

"ఎందుకంటే మీ వయసు అమ్మాయిలకి ప్రేమ ఒక తియ్యని స్వప్నం"

"ఏం? 'స్వప్నం' అని అంటున్నారేం? ప్రేమ జంకా? ప్రేమించినవాళ్ళు పెళ్ళి చేసుకోకూడదా?" అడిగేసింది వుండబట్టక

"ఎందుకు చేసుకోకూడదు? వాళ్ళకి ధైర్యం మనసులోవుంటే. ఆర్థికంగా స్తోమతవుంటే చేస్కోవచ్చు! పెద్దవాళ్ళ అండవుంటే సుఖపడొచ్చు! కానీ... ఇవన్నీ జరగడం కష్టం గదా?"

"మరయితే మీరవే ఎందుకు రాస్తున్నారు?"

"పాఠకులకోసం!"

"కేవలం అంతేనా? మీకు రచయితగా ఒక ప్రత్యేకమైన అభిప్రాయం అంటూలేదా?"

"అంటే?"

"అంటే ఎలాచెప్పాలో నాకు తెలియడం లేదు చూడండీ! ప్రతీ రచయితకి తనది అంటూ ఒక స్వంతఆలోచనా. అభిప్రాయమూ సమాజం గురించీ ఒక.... ఒక అదే.... నిర్ధారణా..."

స్వరూప్ నవ్వేడు పలచగా బలహీనంగా.

"మీరన్నది అర్థమయింది! నా స్వంత భావాలు గురించీ అడుగుతున్నారు మీరు!...." అని. ఆగేడు ఆకాస్సేపట్లోనే అతని ముఖం అరుణిమాదాల్చింది! "చూడండి మీపేరేంటన్నారు ... లత ... లతగారూ! స్వంతభావాలకీ నా రచనలకీ ముడిపెట్టొద్దు మీరు! నేనవి ఎందుకు రాస్తున్నాననీ అడగొద్దు! మీకు యిష్టమయితే చదవండి!"

ఇతను.... మనిషేకాకుండా స్వభావం కూడా చాలా ఆశ్చర్యంగా. విపరీతంగా అనిపిస్తున్నాడు అనుకుంది

ఆ తరువాత అతనేదో సరదాగా కబుర్లు చెప్పేడు అయితే హ్యూమర్‌గా కూడా మాట్లాడతాడిన్నమాట! అని నవ్వొస్తుపోయి. నవ్వేసింది


ఒకటి రెండుసారు వెళ్ళింది వాళ్ళింటికి. తల్లి అలా వెళ్ళొద్దంది "అతను మగవాడనా. వెళ్ళొద్దంటున్నావు?" అందితను కోపంవచ్చి

"కాదు జబ్బుమనిషి అని...."

"ఏం? అంటుకుపోతుందా?"

"నోర్మూయ్య ఆ చేవాగకు! వెళ్ళిచూకో!"

తల తిరిగినటయింది మనసు పాడయింది. కోపం వచ్చేసింది తల్లిమీద జాలి కెరటంలా పొంగింది అతనిమీద చిరాకేసింది తన మీద తనకే ఛఛ! ఏమిటిది ఎందుకిలా అవాలి? ఎందుకిలా?.... అతనంటే ఎంత చులకన అమ్మకి? పాపం! జబ్బువాడిపడం వల్లనేకదా? అదతని నేరమా?! అసలేం




నా జోకులు

"నా జోకులు అందర్నీ నవ్వించి ఆలోచింపచేస్తాయి...." అన్నాడు జోకారావు కాకారావుతో.

"అవునవును ముందు నవ్విస్తాయి. తరువాత ఏ పత్రికలో అంతకు ముందు చదివామా అని ఆలోచింప చేస్తాయి" అన్నాడు కాకారావు

—ఐ సి వాట్స్ (గోదావరిఖని)





ఎందుకు?

బస్టాపులో నిలబడి వున్నారు సుజాత, సునీత.

"ఏమిటండీ ఆ వెళ్ళే ఆయన మిమ్మల్ని కోపంగా చూస్తూ వెళతాడెందుకు?" అడిగింది సుజాత సునీతని

"మా వారే వారం రోజుల్నుంచీ మాటల్లేవు మా ఇద్దరికీ" చెప్పింది సునీత.

- జె. సాయి విద్యాసాగర్ (హైద్రాబాద్)

జబ్బా?.... ఆత్రం ఆత్రం ఆందోళన విచారం బాధ

"ఇంటర్నల్" అంది ప్రియదర్శిని! అంటే ఏమిటి? టీబీయా? లివర్ ట్రబులా? హార్ట్ ఎటాకా? ... తన బుర్రకి తెలిసినవన్నీ వల్లించుకొంది. కేన్సర్! కేన్సర్ కాదుగదా?! అమ్మో! ఆ ఆలోచనే ఒళ్ళంతా వణికించేసింది. రక్తం వేగంగా పరిగెత్తింది. ఒళ్ళు చెమటు పట్టేసింది. ప్రియదర్శినిని గుచ్చి గుచ్చి అడిగింది అది నాన్చి నాన్చి "కేన్సరు కాదే" అంటే. అప్పటికి. తన గుండె స్పీడు తగ్గింది కొంత

"మరేమిటే?"

"టీబీలాంటిదేను. కొన్నాళ్ళు టీబీ హాస్పిటల్లో వుంచేర్ట! బాగుపడ్డాట్ట! తర్వాత మళ్ళా పీక్ అయిపోతూండడం జరుగుతోంది నెలలో సగం రోజులు బావుంటే. సగం బావుండడు"

"పాపం ... దానికి క్యూర్ లేదా?"

"చాలామంది డాక్టర్లకి చూపించేర్ట! వాళ్ళు రోగానికి ఏదో మందిస్తారుగాని ఆయుష్యానికి యివ్వలేరు కదా!" అని. "ఒసే ఎందుకే, ఇట్లా పేపుకు తింటున్నావు నన్ను? నా చెవిన పడిన వేవో నీకు చెప్పేనునుమా మళ్ళా ఇలా నన్ను వేపుకుతినకు అతనిమీద యింట్రెస్టుంటే. వెళ్ళి అతన్నే అడుగు!" అంది ప్రియదర్శిని ఛర్రుమని

నిట్టూర్చింది. ఎంత దురదృష్టం! ఆ వయసులో. ఏ అనుభవాలూ లేకుండా

అతన్ని చూసినరోజే ఏదో కుతూహలం కల్గింది. అతను రచయితని తెలిసేకా ఇంట్రెస్టు ఎక్కువైంది జబ్బుమనిషి అని తెలిసేక, విరాగంతో, జాలితో, ఆపేక్షతో ఆలోచనలు పూర్తిగా ఆక్రమించేయి తనని! అతన్తో తనని మాట్లాడవద్దని. కలుసుకోవద్దని ఆంక్ష పెట్టేక- ఆ ఆరాటం మరింతయింది!!

తల్లి కట్టడి చేసింది వెళ్ళనివ్వకుండా! ఆవిడతో పోరాడ్డానికి భయం! ఇంతవరకెప్పుడూ ఎదిరించలేదు. ఏ విషయంలోనూ!

ఆరోజు సాయంత్రం అతను కొంచెం కులాసగా వున్నట్టు కనిపించేడు ఒక్కడూ షికారుగా వీధిలోకి వెళుతోంటే చూసింది గబగబా జుత్తూ, చీరే సర్దుకుంది తల్లితో "మా ఫ్రెండు యింటికెళ్ళి యిప్పుడే వచ్చేస్తాను" అని చెప్పింది

"ఎవరే ఫ్రెండు?"

"నీకు అనుమానం ఒకటీ! అబ్బ! ఆడదేలేవే"

"సరే వెళ్ళు! వేగిరం రా!"

త్వరత్వరగా వెళ్ళి. అతని పక్కన నడవసాగింది అప్పటికే ఎన్నియుగాలో అయినట్టుంది తనకి అతన్ని కలుసుకొని స్వరూప్ తలతిప్పి చూసేడు. అదేమిటి! అట్లా ఆశ్చర్యంగా చూస్తున్నాడేం? విస్తుపోయింది. తనెవరో మరిచిపోయేడా?

"నేనండీ! సుమలతని! మీ పక్కింట్లో వుంటున్నాం! రెండుసార్లు మీ ఇంటికి వచ్చేను. మీ కథలంటే నాకెంతో...."

స్వరూప్ తలాడించి. నవ్వి ఊరుకున్నాడు.

ఏమిటితని వైఖరి! ఆడపిల్ల వచ్చి పలకరించితే. చనువుగా మాట్లాడితే. అంత బెట్టు చేసాడేం? ఈ సీన్లో ముసలాడు కూడా తెగ కరిగా మీదా అయిపోతాడే. ఇతను వయసులో వుండి కూడా! దెబ్బ తిన్నట్టయింది నిట్టూర్చింది. మళ్ళా తమాయించుకుంది

"మీ ఇంటికి మళ్ళా వద్దామనుకున్నానండీ. కానీ...."

స్వరూప్ "రాలేకపోయేరా?" అంటాడని వెయ్యి చెవుల్తో సిద్ధంగా వుంది "అలానా?" అన్నాడతను

"ఏదోపని.... వద్దామంటే...." ఏదేదో మాట్లాడాలని తహతహగా వుంది కథలు రచయితలు. అతని రచనలు ఇంకా అతని ఆరోగ్యం ఇంకా-ఏదో నోరు పెగలడంలేదు. సరిగా. ఏం చెప్పాలనుకుందో. చెప్పలేకపోతోందేమిటి! వూరుకుంటే బాగుండదే?

"మీరు ఇప్పుడేం రాస్తున్నారు" అడిగింది.


"ఏముంది! నా కథలే" అని. నవ్వి 'మీకు చాలా ఇంట్రెస్టు వుంది నామీద ...ఏం?" అన్నాడతను. నిలువునా చూస్తూ.

ఆ మాట వేణునాదంలా వినిపించింది! ఆ చూపు పూలబాణం అయి. వచ్చి గుచ్చుకుంది గుండెల్లో. అంతవరకతను అట్లా మాట్లాడలేదు. మరి ఆ విధంగానూ చూడలేదు ఎంత చక్కగా చెప్పేడు నిలువునా చూసేడు తల నించీ, పాదాలవరకూ. ప్రతీ భాగాన్నీ! ఒళ్ళు పులకరించింది అదేమో!

ఇష్టమయిన వస్తువేదో. దానంతట అదే వచ్చి. చేతుల్లోకి వాలినట్టు అనుభూతి! ప్రకంపన! తన్మయత! వివశత్వం!!

వెయ్యికళ్ళతో చెవులతో ఎదురుచూచింది. అలాంటి మాట. మరొకటి. మరోమారు వినాలని మళ్ళా అలాగే చూడాలని! ప్చ్! అతను

మార్పు




MONI..

మౌనంగా వుండిపోయేడు

"మీ కథలంటే నాకు చాలా ఇష్టమండీ!"

ఆ మాట అడివరకు చెప్పలేదా? మళ్ళా రికార్డు వేసిందేమిటి? ఛ: అంతకంటే. ఇంక. ఎలా చెప్పాలి. తన యిష్టాన్ని? అభిమానాన్ని?

ఇద్దరూ నడుస్తున్నారు అతనంటే తన కిష్టం. అతన్తో ఏదో ఒకటి మాట్లాడ్డం ఇష్టం ఇప్పుడిలా అతన్తో కలిసే నడుస్తోంటే. తన కెంత బాగుందీ! అదిగో వ్యాకెవరో అదోకలా చూస్తున్నారు తనకి తెల్సిన వాళ్ళు ఎవరైతే? భయం వేసింది. వెళ్ళి పోవాలనుంది వెనక్కి వెళ్ళకూడదనీ వుంది

బలవంతంగా వెనక్కి మళ్ళింది సుమలత.

ఆ రాత్రి అతనికి జ్వరం వచ్చిందని. మన్నాడు వింది. తననితను తిక్కించుకొంది. తను మామూలుగానే మాట్లాడిందే! ఏమీ అధికంగానీ. పొగరుగా గానీ మాట్లాడలేదే! అయినా అసలతేను అలాంటిదేదీపట్టించుకున్నట్టు కనిపించదే! మరి ? ...

నాల్రోజులు మామూలుగా అతను మూలుగుతూ పడుకోవడం సుమలతని కలవర పరిచేసింది. ఒక్కసారయినా వెళ్ళి చూడాలన్పించి తల్లి చూపులూ మాటలూ బోనులాగా బంధించేసేయి నిట్టూర్చడం డాబామీద అసహనంగా తిరుగాడడం అంతే తను చేయగలిగింది అంతే అంతే ఛ! స్వేచ్ఛ లేదు షడితే మగాడయి పుట్టాలి మనసులో పుట్టే ఏఅనుభూతి అయినా. కోరిక అయినా మగాడి కయితే వెంటనే నెరవేరుతుంది. అది వాడి జన్మ అదృష్టం!

తనేం చేయగలదు. తనకి ఇష్టమయిన స్వరూప్ కోసం? అతనలాంటి సరిస్థితుల్లో వుంటే....?

గుండె ఆవేదనతో కొట్టుకుంది. మంచం మీద పడుకుని. తన అశక్తతకి. నిస్సహాయత్వానికి కన్నీరు కార్చింది. యిష్టమైన పని చేయలేని, బతుకేం బతుకు?! అతలాకవేళ ....మరణిస్తే? రాత్రి కలవచ్చినటికిపోయింది గజగజా! అతన్ని చూడకుండానే. శవాన్ని తీసుకుపోయినట్టూ. కల! ఛీ ఛీ! పాడు కల! తిట్టుకుంది.

"ఏమిటే? అలా అయిపోయేవు!" అంది తల్లి. కూతుర్ని ఆశ్చర్యంతో చూసి. "ఏమయిందే!" వొళ్ళు ముట్టుకు చూసింది

"చల్లగానే వుందే! సరిగ్గా చెప్పవే? తల్లీ! ఎందుకిలా వున్నావు?"

ఏం చెబుతుంది? ఏడవాలని వుందసలు! ఏడిస్తే ఏదో కొంప మునిగిపోయిందని అమ్మ గోలపెడ్తుంది!

"నాకు చెప్పకుండా. తెలీకుండా వెళ్ళనేమిటి వాళ్ళింటికి?"

ఎంత అనుమానం!!

"చెప్పు! నువ్వు ఈ మధ్య నా మాట వినడంలేదు సరిగ్గా.. అతని దగ్గరకే నా వెళ్ళేవు? అసలే జబ్బు మనిషయితే. నువ్వు తిన్నగా వుండకుండా...."

"అమ్మా!!" అరిచేసింది ఆవిడ మాటలు వినలేక! ఆవిడ ఇంకా సణుగుతూ వెళ్ళిపోయిందక్కడికంచి

* * *

"నువ్వెట్టా అతన్తో చనువుగా వుండకు! అతడిది చాలా డెలికేట్ తత్వం! తెలిసిందా? ఎదుటివాళ్ళు ఏమాత్రం విపరీతంగా ప్రవర్తించినా. అతను ఫీల్ అవుతాడు! దాంతో అనారోగ్యం తిరగబడ్తుంది!"

అంది తల్లి సుమలతతో. అది యిష్టంలేని బెదిరింపో, నిజమైన మాటో బోధపడలేదు సుమలతకి. ఆవిడకి జవాబివ్వటం యిష్టంలేక వూరుకుంది.

అతను కోలుకున్నాడు!! నీరసంగావున్నా తిరుగాడుతున్నాడు! గాస్తున్నాడని. తన కిటికీ యిచ్చిన సందేశం ద్వారా తెలుసుకుని సంతోషించింది సుమలత

కాని—మళ్ళా— ఈ వేళ?!.... ప్చ్!

నలత చెయ్యడానికి కారణం తనేలా అవుతుంది? అమ్మ అలా అందని. తనూ అనుకుంటోందా?!....తనకి అతనిమీద కోపం గస్తే లోపల అనుకుంటుంది 'గర్వం' అని తనంటే నిర్లక్ష్యం అని అంతేగాని పైకి అనలేదే! ఏమో! తన న్నుదతనివేపు ఎట్లా చూసిందో? ఏమో! అలా చూసినంత మాత్రాన. అతను ఫీలవుతాడా? ఛ ఛ! అంతా తన వెర్రి! భ్రమ!....

స్వరూప్ మళ్ళా రిపాలో వచ్చేసేడు. రెండు రోజులు మాత్రం పడుకున్నాడు! ఆ తర్వాత లేచి తిరుగుతున్నాడు!

సుమలత మనసు శాంతి పొందింది.

* * *

ఇంటిముందు పందిరి యింకా పచ్చిగానే వుంది. పెళ్ళి అయిపోయింది వేడుకలన్నీ జరిగిపోయేయి. అవాళ సుమలత అత్తవారింటికి వెళ్ళేరోజు గుండె ఏదో వెలితితో గుబు



## ఏ చేత్తో ?


అప్పారావు హైక్లాస్ హోటల్ కెళ్లాడు. అక్కడ చికెన్ రెండు చేతులతో తినేస్తున్నాడు గబగబా.

"అలా కాదుసార్. కుడిచేత్తో నైఫ్. ఎడంచేత్తో ఫోర్కుపట్టుకుని ఎంచక్కా తినాలి" చెప్పాడు సర్వరు

"మరి ఈ చికెన్ ఏ చేత్తో తినాలయ్యా?" గాభరాగా అడిగాడు అప్పారావు.

—పి. వెంకటరమణ (విజయనగరం)

స్ట్రాంగ్ !....





### ప్రతిష్ట

ఒక జర్మన్ మాస్కో వెళ్లాడు. వాళ్ళావిడకు ఉత్తరంగాస్తూ 'నేను నెలకు రెండు వందల రూబుళ్ళు సంపాదిస్తున్నాను కానీ ఇక్కడ ఒక కోడిపిల్ల ఖరీదు పది రూబుళ్ళు'.

నాలుగురోజుల తర్వాత ఓ పోలీసాఫీసరు వచ్చాడు. "అటువంటి ఉత్తరాలు గాయకూడదు అవి మా దేశ ప్రతిష్టను దెబ్బతీస్తాయి" అని హెచ్చరించాడు.

మరో ఉత్తరంలో జర్మన్ ఇలా రాశాడు 'ఇది చాలా మంచి నగరం ఇక్కడ ఒక పెద్ద ఏనుగు ఖరీదు ఎనిమిది రూబుల్లే ఏనుగు ఇష్టం లేకనుకో. మరో రెండు రూబుళ్ళు వేసి ఎంచక్కా కోడిపిల్లని కొనుక్కోవచ్చు...'

– పి. వెంకటరమణ (విజయనగరం)

ఒగా వుంది.

అతనికోసం. తను పీటమీంచి వెతికింది కళ్ళతో, పందిట్లోకి. ఉహూ! కనిపించలా! బహుశా! అప్పుడూ మంచంమీదే వున్నాడేమో!! నిట్టూర్చింది తర్వాత–మళ్ళా– తను వెళ్ళిపోతే– కనిపించడు!! ఎలా? ఎలా!....డాబా ఎక్కింది. తిరిగింది అటు యిటు అతని దర్శనంఅవలేదు అసంతృప్తితో దిగింది వెళ్ళిపోయే వేళయింది!

ఒక్కసారి....ఒక్కసారి ... కనిపిస్తే బావుండును! చూడాలని మనసు కొట్టుకుంటోంది దాని ఆ వేగం వీళ్ళందరికీ ఏం తెలుసు? ఈ సముద్రం పొంగు. యిందులో అనుభూతి. ఎవ్వరికీ తెలియవు! ఆఖరికి అతనికి కూడా.! ప్చ్!...

సుమలత ఆఖరుసారిగా కళ్ళు తుడుచుకుంది ఎవ్వరూ చూడకుండా "పోనీలెండి! మీరు కనిపించకపోయినా. మీ కథలు చదువుకుంటాను! అవి కనిపించితే, మిమ్మల్ని చూసినట్టే ...' తనని తను ఓదార్చుకుంది

రిక్షా ఆ వీధి మలుపు తిరిగేవరకు, రెండు కళ్ళు ఆరాటంతో ఆర్ద్రమవుతూనేవున్నాయి.

❋

